జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ
బుధవారం | 8 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 9



# భూ భారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- ఈ - ఆఫీస్ వినియోగాన్ని పెంచి, పరిపాలనలో పారదర్శకత సాధించాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



2 లో...

రూ. 9 లక్షలు స్వాహా?




# సీపీఎఫ్ సంస్థ మేనేజర్ చేతివాటం

- విత్తనాలు పంపిణీ చేయకుండానే నిధుల గోల్‌మాల్ జీతాల్లో కోత
- విధిస్తున్నారంటూ క్షేత్రస్థాయి సిబ్బంది ఆవేదన
- విచారణ జరిపి న్యాయం చేయాలని బాధితుల డిమాండ్

గ్రామాల్లో అటవీ వనరులను పెంపొందించి, పేదలకు జీవనోపాధి కల్పించడమే ధ్యేయంగా పని చేయాల్సిన సీపీఎఫ్ సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్ సంస్థలో అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చెన్నారావుపేట మండల కేంద్రంలో సంస్థ మేనేజర్ వ్యవహారశైలిపై అటు సర్పంచ్‌లు, ఇటు క్షేత్రస్థాయి సిబ్బంది తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

● చెన్నారావుపేట, ప్రజాజ్యోతి

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యత పాటించాలి..!

## వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదా



- ఆశాలపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్
- పనుల్లో వేగం పెంచాలి నాణ్యతలో రాజీ పడొద్దు
- లబ్ధిదారులకు సకాలంలో ఇళ్లు అందజేయడమే లక్ష్యం..
- క్షేత్రస్థాయిలో పనులను తనిఖీ చేసిన వరంగల్ జిల్లా కలెక్టర్

**సంగెం,ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):** మండలంలోని ఆశాలపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం స్వయంగా పరిశీలించారు.క్షేత్ర స్థాయిలో నిర్మాణ పనులను తనిఖీ చేసిన కలెక్టర్,పనుల వేగం పై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..పేదలకు సొంత ఇంటి కలను నిజం చేసే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు.అధికారులు సమన్వయంతో పనిచేసి,ఎక్కడా

మిగతా 2 లో...

# ప్రజల ఆరోగ్యమే ప్రథమ కర్తవ్యం

- శాస్త్ర విజ్ఞానంతో మెరుగైన వైద్య సేవలు అందించాలి
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రథమ కర్తవ్యం అని శాస్త్ర విజ్ఞానంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు.మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ఆరోగ్యవారోత్సవాల సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోగ్య అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ దివాకర జెండా ఊపి ప్రారంభించారు.ఈ ర్యాలీ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి డిఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన ఫ్ల కార్డులు నినాదాలతో కొనసాగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 2026 ప్రపంచ

మిగతా 2 లో...

# ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను ఆకస్మిక తనిఖీ

- తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**హన్మకొండ, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి )** హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మంగళవారం హన్మకొండలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను ఆకస్మికంగా సందర్శించి, ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సమగ్రంగా పరిశీలించారు. మొదటగా ఓపీ కౌంటర్ల వద్ద సేవల పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, రిజిస్టర్ల నిర్వహణపై సమీక్ష చేశారు. అనంతరం ఫార్మసీని తనిఖీ చేసి, ఔషధాల నిల్వలు, పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా లేబర్ రూమ్, వార్డులు మరియు ఇతర విభాగాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కొన్ని వార్డుల్లో స్వల్పంగా శుభ్రత లోపం గమనించిన కలెక్టర్, వెంటనే శుభ్రత ప్రమాణాలను మెరుగుపరచాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.వైద్య సేవల అమలు విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్, రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలను సేకరించారు. వైద్య సిబ్బంది విధులకు సమయానికి హాజరు కావడంతో పాటు

మిగతా 2 లో...

## భూ భారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి ):** భూ భారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, ఈ – ఆఫీస్ వినియోగాన్ని పెంచి, పరిపాలనలో పారదర్శకత సాధించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులకు సూచించారు. మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో భూ భారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియపై క్షుణ్ణంగా సమీక్షించి, పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతిలో గల వివిధ మాడ్యూల్స్ లోని సక్సెషన్, మ్యుటేషన్, ఖాతా సమీకరణ, డేటా కరెక్షన్, అర్బన్ ల్యాండ్, కోర్టు కేసులు, జీపీపీ, పీపీబీ, నాలా, తదితరాల పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో ఈ – ఆఫీసు విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ఈ – ఆఫీస్ వినియోగాన్ని పెంచి, పరిపాలనలో పారదర్శకత, వేగాన్ని సాధించాలన్నారు. ఈ – ఆఫీసుపై శిక్షణ పొంది, వివిధ అంశాలలో అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ–ఆఫీస్ వ్యవస్థను పూర్తి స్థాయిలో అమలు చేసి, సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, అన్ని మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యత పాటించాలి..!



(మొదటి పేజీ తరువాయి... )

జాప్యం జరగకుండా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యంగా నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, లబ్ధిదారులకు నిర్ణీత సమయంలోగా ఇళ్లను అప్పగించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ లబ్ధిదారులతో నేరుగా ముచ్చటించి,వారికి ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.నిధుల విడుదల లేదా ఇతర సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణంతో పాటు మౌలిక సదుపాయాల కల్పన పై కూడా దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి,ఎంపీడీఓ రవీందర్,హౌసింగ్ విభాగం డీఈ మరియు ఏఈలు,గ్రామ సర్పంచ్ కొంగర మల్లమ్మ,ఉప సర్పంచ్ బోల్లెబోయిన కిషోర్ యాదవ్,పంచాయతీ కార్యదర్శి సృజన,ఇతర గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను ఆకస్మిక తనిఖీ



(మొదటి పేజీ తరువాయి... )

రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.ఆసుపత్రి క్యాంటీన్‌ను కూడా పరిశీలించిన కలెక్టర్, ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా వంట నూనెను పునర్వినియోగం చేయవద్దని హెచ్చరించారు.మొత్తం ఆసుపత్రి నిర్వహణను మరింత సమర్థవంతంగా, శుభ్రతతో నిర్వహిస్తూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఆర్ఎంఓ డాక్టర్ మంజుల, డ్యూటీ డాక్టర్లు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సీపీఎఫ్ సంస్థ మేనేజర్ చేతివాటం

**రూ. 9 లక్షలు స్వాహా?**




- విత్తనాలు పంపిణీ చేయకుండానే నిధుల గోల్‌మాల్ జీతాల్లో కోత
- విధిస్తున్నారంటూ క్షేత్రస్థాయి సిబ్బంది ఆవేదన
- విచారణ జరిపి న్యాయం చేయాలని బాధితుల డిమాండ్

**గ్రామాల్లో అటవీ వనరులను పెంపొందించి, పేదలకు జీవనోపాధి కల్పించడమే ధ్యేయంగా పని చేయాల్సిన సీపీఎఫ్ సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్ సంస్థలో అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చెన్నారావుపేట మండల కేంద్రంలో సంస్థ మేనేజర్ వ్యవహారశైలిపై అటు సర్పంచ్‌లు, ఇటు క్షేత్రస్థాయి సిబ్బంది తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.**

● చెన్నారావుపేట, ప్రజాజ్యోతి

### ››› తీర్మానాలు తీసుకున్నారు.. విత్తనాలు ఇవ్వలేదు!

గత ఫిబ్రవరి మాసంలో మండలంలోని సుమారు 30 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శుల నుంచి విత్తనాల సరఫరా పేరుతో సంస్థ ప్రతినిధులు తీర్మానాలు చేయించుకున్నారు. తీర్మానాలు ఇచ్చి నెలలు గడుస్తున్నా, నేటికీ గ్రామాలకు విత్తనాల పంపిణీ జరగలేదు. ఈ క్రమంలో సుమారు రూ.9 లక్షల రూపాయల నిధులను సదరు మేనేజర్ స్వాహా చేసినట్లు సర్పంచ్‌లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి కల్పన పేరుతో నమ్మించి నిధులను దారి మళ్లించడంపై గ్రామ ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ››› సిబ్బంది కడుపు కొడుతున్న మేనేజర్!

సంస్థలో రాత్రింబగళ్లు కష్టపడి పనిచేస్తున్న క్షేత్ర స్థాయి సిబ్బంది పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. వారికి రావాల్సిన వేతనాల్లో మేనేజర్ భారీగా కోత విధిస్తున్నట్లు తెలుస్తోంది.మాకు ఆశ పెట్టి పని చేయించుకుని, చివరకు రావాల్సిన జీతాల్లో 75 శాతం మేనేజరే తీసుకుంటున్నారు అని పలువురు ఉద్యోగులు వాపోతున్నారు. అడిగితే ఉద్యోగాల నుంచి తీసేస్తామనే బెదిరింపులు వస్తున్నాయని వారు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు.

### ››› అధికారులు స్పందించాలి..

ఒక మంచి ఉద్దేశంతో పనిచేయాల్సిన సంస్థలో ఇలాంటి అక్రమాలు జరగడం పట్ల స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఎంఆర్ఓ మరియు వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి సమగ్ర విచారణ జరపాలని బాధితులు కోరుతున్నారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని, గ్రామాలకు రావలసిన విత్తనాలను, సిబ్బందికి రావాల్సిన వేతన బకాయిలను ఇప్పించాలని వారు వేడుకుంటున్నారు.

## ప్రజల ఆరోగ్యమే ప్రథమ కర్తవ్యం

(మొదటి పేజీ తరువాయి... )

ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ఆరోగ్యం కోసం కలిసి, శాస్త్రానికి మద్దతుగా నిలబడండి (టుగెదర్ ఫర్ హెల్త్.స్టాండ్ విత్ సైన్స్)"అనే థీమ్ తో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు.విజ్ఞాన శాస్త్రంతో కలిసి ఆరోగ్యం కోసం ఐక్యంగా ఉందాం అనే ఈ సంవత్సరం థీమ్ తోఐక్యంగా అందరూ కలిసికట్టుగా పని చేసి అందరిని ఆరోగ్యవంతు లుగా తయారుచేయాలనే తపనతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, వ్యాయామం పోషకాహారం మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని,చేతులు శుభ్రంగా ఉంచుకోవడం దురలవాట్లకు దూరంగా ఉండడం తదితర ఆరోగ్య సూత్రాలను పాటించాలని ప్రజలను కోరారు.అపోహలు,మూఢ నమ్మకాలకు దూరంగా ఉంటూ,శాస్త్రపరమైన అవగాహనతో ముందుకు సాగితేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యం అవుతుందని తెలిపారు. ఆరోగ్య సిబ్బందితోపాటు ప్రజాప్రతినిధులు యువజన సంఘం నాయకులు మహిళా సంఘాల ప్రతినిధులు వారి వారి బాధ్యతగా ప్రజలకు అవగాహన కల్పించి ఆరోగ్యం పట్ల ప్రజలు శ్రద్ధ వహించేటట్లు చూడాలని విజ్ఞాన శాస్త్రం రోజురోజుకి పెరిగిపోతుందని దానికి అనుగుణంగా ములుగు జిల్లాలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మెడికల్ కాలేజ్ లాంటి సంస్థలలో ప్రావీణ్యులైన డాక్టర్లు పని చేస్తున్నారని వారి సేవలను వారి సూచనలను ప్రజలు పాటించి ఆరోగ్యవంతులుగా తయారవుతారని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ..ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో ఆరోగ్యం గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సిబ్బందిని కోరారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీలో పోషకాహార ప్రాముఖ్యతను దురవాలవాట్ల వల్ల కలిగే అనారోగ్యాలను ఆరోగ్య సూత్రాలు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆరోగ్య సిబ్బంది మెడికల్ కాలేజ్ విద్యార్థులు నర్సింగ్ కాలేజ్ విద్యార్థినీలు ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు నినాదాలతో గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ ములుగు నుండి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీని నిర్వహించడం జరిగిందని తెలిపారు.అనంతరం ములుగు జిల్లా సాంస్కృతిక కళాజాత బృందం ఆరోగ్య సూత్రాల మీద పాటలతో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ జగదీశ్వర్,ములుగు మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు, అసోసియేటెడ్ ప్రొఫెసర్లు, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్,నాగ అనేష్,మున్సిపల్ కమిషనర్ రమేష్,మాస్ మీడియా అధికారి సంపత్,ప్రోగ్రాం మానిటరింగ్ సూపర్వైజర్స్ వెంకట్ రెడ్డి,సురేష్ బాబు, ఫార్మసీ డిస్టిక్ స్టోర్ ఇంచార్జి వినోదర్,హెచ్ఇ తిరుపతయ్య,ప్రజా ప్రతినిధులు,మెడికల్ కాలేజ్ ట్యూటర్స్,తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం,పోలీస్ అధికారులు,ములుగు మెడికల్ కాలేజ్ విద్యార్థులు, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# త్రైతాశకం 48వ కాల సూచిక ఆవిష్కరణ

- ఆధ్యాత్మిక అంశాలతో సమగ్ర కాలసూచిక విడుదల
- ఆవిష్కరించిన ఆర్టిఐ జాతీయ చైర్మన్ చంటి ముదిరాజు, రాష్ట్ర అధ్యక్షురాలు స్రవంతి



**ఎల్కతుర్తి ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ఇందు జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి అధ్యక్షుడు సదా నిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ, హైదరాబాద్ రవీంద్రభారతిలో సమాచార హక్కు చట్ట సాధన కమిటీ జాతీయ అధ్యక్షుడు చంటి ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులతో కలిసి త్రైతశకం 48 వ కాలచోచికను ఆవిష్కరించారు. అని హిందూ జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి ఎల్కతుర్తి శాఖ అధ్యక్షుడు సదా నిరంజన్ సిద్ధాంతి తెలిపారు. ఆధ్యాత్మిక విషయాల సమగ్ర వివరణ ఈ సందర్భంగా చంటి ముదిరాజ్ మాట్లాడుతూ, పాల సూచికలో ఆధ్యాత్మిక అంశాలను సరళమైన భాషలో పొందుపరిచినట్లు తెలిపారు. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు అందించిన జ్ఞానం ఇందులో విశాదంగా వివరించబడిందని పేర్కొన్నారు. యుగాది – ఉగాది వివరణ ప్రత్యేకత జీవాత్మ, ఆత్మ, పరమాత్మల విశిష్టతలను స్పష్టంగా వివరిస్తూ యుగాది"అనే పదం"ఉగాదిగా మారిన విధానాన్ని అర్థవంతంగా వివరించారని తెలిపారు. తెలుగు సాంప్రదాయ కాలమానం ప్రతిబింబం చైత్రమాసం నుండి పాల్గొనమాసం వరకు తెలుగు సాంప్రదాయ కాలమానాన్ని ప్రతిబింబించే విధంగా ఈ కాలసూచిక రూపొందించబడినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి హిందూ జ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి శాఖ అధ్యక్షుడు సదా నిరంజన్ సిద్ధాంతి ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్టిఐ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో “బాలిక” చిత్రం షూటింగ్ ప్రారంభం





**హనుమకొండ ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)** బెంగుళూరు మహానగర నేపథ్యంలో రూపొందుతున్న “బాలిక” చిత్ర షూటింగ్ ప్రస్తుతం వరంగల్ నగరంలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా చిత్ర హీరోయిన్ శృతిక, వరంగల్‌లోని ప్రసిద్ధి చెందిన భద్రకాళి దేవాలయంను సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజ కార్యక్రమం అనంతరం దేవస్థానం అర్చకులు పార్నంది నరసింహామూర్తి వారు శృతికకు అమ్మవారి శేషవస్త్రాన్ని బహుకరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్త తౌనుపునూరి వీరన్న, సీనియర్ అసిస్టెంట్ కూచన హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిత్రబృందం సభ్యులు మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో షూటింగ్ విజయవంతంగా పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వరంగల్ నగరంలోని చారిత్రక ప్రదేశాల్లో చిత్రీకరణ జరగడం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని తెలిపారు.స్థానిక భక్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి హీరోయిన్‌ను చూసేందుకు ఆసక్తి కనబరిచారు. ఈ సంఘటనతో భద్రకాళి దేవాలయం పరిసరాల్లో కొంతసేపు సందడి నెలకొంది.

## రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుదాం

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):** రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుదామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలోభాగంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల జీజీహెచ్ ఆధ్వర్యంలో, మెడికోస్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సహకారంతో మంగళవారం జిల్లా కేంద్రంలోని చంపక్ హిల్స్ పరిధిలో గల ప్రభుత్వ వైద్య కళాశాలలోని కాన్ఫరెన్స్ హాల్లో మెగా రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై, మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం అత్యంత మహత్తరమైన సేవ అని పేర్కొన్నారు. సమాజంలో అవసరమైన వారికి సమయానికి రక్తం అందించడం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. రక్తదానం చేయడం చాలా గొప్ప కార్యక్రమమని, యువత ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో వైద్య విద్యార్థులు, సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి, మానవతా సేవకు తమ వంతు సహకారం అందించారు. వైద్యులు ఈ రక్త సేకరణ ప్రక్రియను పర్యవేక్షిస్తూ, దాతలకు అవసరమైన సూచనలు చేశారు. వైద్య కళాశాలలోని ల్యాబ్ ను సందర్శించి, పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ రాజలింగం, జీఎంసీ ప్రిన్సిపల్ డా. నాగమణి, ఆర్ఎంఓ డా. కోటాచలం, వైద్యులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

- ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు త్రాగు నీటి సమస్య
- వేసవి దృష్ట్యా ప్రజల విజ్ఞప్తి




**ధర్మసాగర్, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి)** వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని పలు గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలకు ప్రతిరోజూ అనేక మంది ప్రజలు వివిధ పనుల నిమిత్తం వస్తుండగా, వారికి సైతం త్రాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు.ప్రత్యేకంగా మండల కార్యాలయం, పంచాయతీ కార్యాలయాలు, ఆరోగ్య కేంద్రాలు వంటి ప్రదేశాల్లో త్రాగునీటి కొరత తీవ్రంగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేడి తీవ్రత అధికంగా ఉన్న ఈ కాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపశమనం కలుగుతుందని అంటున్నారు.అందువల్ల సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే ప్రధాన ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని ధర్మసాగర్ మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కొత్త రేషన్ దుకాణాన్ని ప్రారంభించిన జి ఎస్ ఆర్



**శాయంపేట ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి :** మండలంలోని మాందారిపేట గ్రామంలో బడుగు అశోక్ కు చెందిన నూతన రేషన్ షాపును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు నిత్యావసర సరుకులను సమయానికి, పారదర్శకంగా అందిస్తుందని తెలిపారు.గ్రామ స్థాయిలో రేషన్ దుకాణాల ఏర్పాటు ద్వారా ప్రజలకు సులభంగా సరుకులు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ కొత్త రేషన్ షాప్ ద్వారా తహారాపూర్ గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ నారాయణ, శాయంపేట ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండారి పైడి, ఉప సర్పంచ్ రావుల శ్రీనివాస్, కొమ్ముల భాస్కర్, చల్లా చక్రపాణి అబ్బు ప్రకాష్ రెడ్డి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, విష్ణు రమేష్ వార్డు సభ్యులు నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉచిత కంటి శిబిరం





**పర్వతగిరి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి)** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని రోళ్ళకల్, నారాయణపురం గ్రామ ప్రజలకు మంగళవారం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి, హనుమకొండ వారి సౌజన్యంతో, లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ ట్రై సిటీ సహకారంతో పాఠశాల ఉపాధ్యాయులు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.మండల విద్యాశాఖాధికారి బిక్షపతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శిబిరం నిర్వహణను అభినందించారు. రోళ్ళకల్ సర్పంచ్ దేవి మంగ్య నాయక్, ఉపసర్పంచ్ ప్రశాంత్, నారాయణపురం సర్పంచ్ జంపా, ఉపసర్పంచ్ ఉమా స్కైలాబ్ పాల్గొన్నారు. శిబిరంలో సుమారు 50 మంది పెద్దలు, 40 మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలు ఉన్న 15 మందికి హనుమకొండలోని ఆసుపత్రిలో త్వరలో ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని కంటి ఆసుపత్రి నిర్వాహకులు లయన్ రవీందర్ రెడ్డి, లయన్ వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, పంచాయతీ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, సీనియర్ సభ్యులు నరసింహారెడ్డి, కొండారెడ్డి, ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, జెవీఆర్ విజయభాస్కర్ రావు, స్వామి, సంపత్, జలెంధర్, అరవింద్ కుమార్, వీరేందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి సుమలత, ప్రజ్వల్ సంస్థ కార్యకర్తలు కోమల, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని ఇంటర్న్‌షిప్ పథకం యువతకు వరం



**ఎల్కతుర్తి ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)** ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే మంచి అవకాశమని ఎల్కతుర్తి మండల స్థానిక ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్ తెలిపారు. హనుమకొండ జిల్లా పరిశ్రమల శాఖ జీఎం నవీన్ కుమార్ ప్రకారం, ఈ పథకం మూడవ దశ ప్రారంభమైంది. ఇంటర్న్‌షిప్ కాలం 6 లేదా 9 నెలలు ఉండగా, నెలకు రూ.9,000 స్టైపెండ్‌తో పాటు రూ.6,000 గ్రాంట్ లభిస్తుంది. 18–25 ఏళ్ల మధ్య వయస్సు గల, కనీసం 10వ తరగతి అర్హత ఉన్న యువత దరఖాస్తు చేసుకోవచ్చు.మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ: 1800116090. కాల్ చేయాలని కోరారు.

## రెవిన్యూ డివిజన్ ఆమోదం కోసం ప్రభుత్వని నిలదీయండి

- డా జాడి రామరాజు నేత



**ఏటూరునాగారం ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి** ఏటూర్ నాగారం రెవిన్యూ డివిజన్ ఆమోదం కోసం ప్రభుత్వని నిలదీయండినీ బీజేపీ జిల్లా నాయకులు డా జాడి రామరాజు నేత అన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ కాంగ్రెస్ బి ఆర్ ఎస్ నాయకులు పనికి మాలిన విమర్శలు చేసుకోవడం బందుపెట్టి ఏజెన్సీ ప్రాంతఅభివృద్ధి పై ద్రుష్టి పెట్టి ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ ఆమోదం పొందే విదంగా మంత్రి ని నిలతీయాలాని అన్నారు అదేవిదంగా నాడు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల రైతుల అభివృద్ధి కోసం ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి ఉత్తరం ఇచ్చినట్టు ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు నాటి ఎమ్మెల్యే కు పాలాభిషేకం చేసిన నాయకులు రెవిన్యూ డివిజన్ ఆమోదం పొందకుండా అడ్డుకుంటుంటే ఎందుకు మాట్లాడుతు లేరో చెప్పాలని అన్నారు అదేవిదంగా బీజేపీ పార్టీ 2023 సెప్టెంబర్ లో రెవిన్యూ డివిజన్ కోసం నిరాహార దీక్ష చేస్తే నాటి ప్రభుత్వం 2023 అక్టోబర్ 7 తారీకు రోజున రెవిన్యూ డివిజన్ ప్రకటన చేస్తూ జీవో రిలీజు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాటి ఎమ్మెల్యే నేటి పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి రెవిన్యూ డివిజన్ ఆమోదంపొందాకుండా అడ్డుకుంటుంటే బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గా రెవిన్యూ డివిజన్ పై స్పందించకుండా మంత్రి కి గూఢచారిగా పని చేస్తూ ఆదివాసీ దళిత బహుజన వర్గాల రైతుల సమస్య లు పరిస్కారం కాకుండా అడ్డుకోవడమే కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీల లక్ష్యమా అన్నారు ఏజెన్సీ ప్రాంతం లో పర్యటన చెయ్యాలని అన్నారు అదేవిదంగా అధికారం లేనప్పుడు ప్రజలను నమ్మించడానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి ఉత్తరం ఇచ్చిన నాటి ఎమ్మెల్యే గా నేడు రెవిన్యూ డివిజన్ ఆమోదం పొందకుండా ఎందుకు అడ్డుకుంటూఉన్నాదో ఏజెన్సీ ప్రాంత ప్రజలకు చెప్పాలని అన్నారు అదేవిదంగా ఇప్పటికైనా ఏటూరునాగారం కన్నాయిగూడెం మంగపేట తాడ్వాయి వాజేడు వెంకటాపురం లో ఉన్నా కాంగ్రెస్ నాయకులు మంత్రి ప్లెక్సీ లకు పాలాభి శేఖం చెయ్యడం బంద్ పెట్టి ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ ఆమోదం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని అన్నారు.

## అన్నారం డౌన్ స్ట్రీమ్ క్వారీలో అక్రమ వసూల్

- లోడింగ్ పేరుతో 1500 నుండి 2000 వరకు వసూల్
- ఇంత జరుగుతున్న చోద్యం చూస్తున్న అధికారులు
- క్వారీ నిర్వాకులపై చర్యలు తీసుకోవాలి
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి )**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోనీ అన్నారం డౌన్ స్ట్రీమ్ క్వారీలో అక్రమ వసూళ్ల పర్వం హేదేచ్ఛగా సాగుతుంది. ఒక్కోలారికి 1500 నుండి 2000 రూపాయల వరకు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నా క్వారీ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ డిమాండ్ చేశారు. క్వారీ లో లోడింగ్ చేస్తూ అధికలోడుతో వెళుతున్నాయనే అనుమానం ఉందని బాడి లెవెల్ కంటే ఎక్కువగా లోడింగ్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దీనిపైన పిఓ గారు స్పందించి అన్నారం డౌన్ స్ట్రీమ్ క్వారీ పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు.

# గర్భిణీల సంక్షేమమే లక్ష్యం మాతా శిశు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- వైద్యులు రోగులకు సమయానికి అందుబాటులో ఉండాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి) :** గర్భిణీల సంక్షేమమే లక్ష్యంగా వైద్యులు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం, జిల్లా కేంద్రంలోని చంపక్ హిల్స్ పరిధిలో గల మాతా శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపీ విభాగాన్ని తనిఖీ చేసి, ఓపీ సేవలను మరింతగా మెరుగుపరచాలని సూచించారు. ఆ సుపత్రిలోని ప్రతి వార్డును సందర్శించి, అక్కడ అందుతున్న వైద్య సేవలు, సదుపాయాలను స్వయంగా పరిశీలించి, గర్భిణీలకు చేయించే వ్యాయామం సరిగా నిర్వహించాలన్నారు. గర్భిణీ స్త్రీలతో కలెక్టర్ మాట్లాడి, ఎక్కడ నుంచి వచ్చారు, ఎలా ఉంది, హీమోగ్లోబిన్ ఎంత ఉంది, ఆసుపత్రిలో అందిస్తోన్న ఆహారం బాగుందా, ఏం ఇస్తున్నారు, సమయానికి మందులు అందిస్తున్నారా? అని వారి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు గర్భిణీలు క్రమం తప్పకుండా అన్ని రకాల పరీక్షలు చేయించుకోవాలని, పోషకాహారం తీసుకోవాలని సూచించారు. చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని ఇవ్వాలన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న సేవలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ నేపథ్యంలో గర్భిణీలు, శిశువుల ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని సమగ్ర వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని, ప్రసవాల సమయంలో తగిన వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య మరింతగా పెంచాలని, ఆసుపత్రుల్లో పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలని, అవసరమైన మందులు, పోషకాహారం అందుబాటులో ఉంచాలని, ప్రతి వైద్యులు బాధ్యతగా పని చేయాలని స్పష్టం చేశారు. రోగులతో సానుకులంగా వ్యవహరిస్తూ, వారికి మెరుగైన సేవలు అందించాలన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఆసుపత్రి రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ పరిశీలనలో ఎంసీహెచ్ సూపరింటెండెంట్ రాజలింగం, ఇతర సంబంధిత అధికారులు, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణపై గిరిజన సంఘాల ఆందోళన

- భూ కబ్జా దారులకు కొమ్ము కాస్తున్న అధికారులను విధులనుండి తొలగించాలి



**ఏటూర్ నాగారం ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి** ఏటూరునాగారం మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద సర్వే నంబర్ 222లో గల సుమారు 15 గుంటల ప్రభుత్వ భూమిని ఆక్రమణ నుంచి కాపాడాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు పొడేం బాబు డిమాండ్ చేశాయి. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కి గిరిజన దర్బార్ లో వినతి పత్రం అందించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 1/70 చట్టం 5వ షెడ్యూల్ పరిధిలో ఉన్న ఈ భూమిని కొంత మంది కబ్జాదారులు అక్రమంగా ఆక్రమించుకుని నిర్మాణ పనులు చేపడుతున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని పలుమార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తగిన చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేసిన కొంతమంది అధికారులు ముడుపులు తీసుకుని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారనే అనుమానం ప్రజల్లో వ్యక్తమవుతోందని పేర్కొన్నారు. దీనివల్ల ప్రభుత్వ భూమి పూర్తిగా ఆక్రమణకు గురయ్యే ప్రమాదం ఉందని, ఇది చట్ట విరుద్ధమే కాకుండా ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే అంశమని తెలిపారు.గిరిజన సంఘాల ప్రధాన డిమాండ్లుసర్వే నంబర్ 222లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలి.ఆక్రమణలో ఉన్న 15 గుంటల ప్రభుత్వ భూమిని తిరిగి ప్రభుత్వాధీనంలోకి తీసుకోవాలి.నిర్లక్ష్యంగా వ్యవహరించిన రెవెన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.భూమి చుట్టూ కంచె ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఆక్రమణలు జరగకుండా చూడాలి.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు పొడేం బాబు మాట్లాడుతూ, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే మరింత ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వివిధ గిరిజన సంఘాల నాయకులు, కొప్పుల రవి. పొదేంశోభన్. బాలు . వంక నరేష్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి అందరం కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి ):** ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి అందరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యమే సమాజాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ప్రజలందరికీ నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వివిధ విభాగాల వైద్యాధికారులందరూ సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అన్ని పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడటాన్ని తగ్గించాలని సూచించారు. అందుకు కావలసిన సదుపాయాలను మెరుగుపరచడంలో అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ ఆసుపత్రుల పాత్ర కీలకమని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకునేలా చూడాలన్నారు. వైద్య రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. వివిధ ఆరోగ్య కేంద్రాల్లో, ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. వారి కృషి వల్ల ప్రజలకు మెరుగైన వైద్యం అందుతోందన్నారు. అనంతరం ఈ నేపథ్యంలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన వివిధ విభాగాల వైద్యాధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలతో పాటు జ్ఞాపికలను అందించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డీసీహెచ్ఎస్ శర్మ, సూపరింటెండెంట్ లు, ప్రోగ్రామింగ్ అధికారులు, సీహెచ్సీ, పీహెచ్సీల వైద్యాధికారులు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఇతర సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సేవలో 'ఎస్.ఆర్. టెంట్ హౌస్' ఆదర్శం

- **బాటసారుల దాహార్తిని తీరుస్తున్న చల్లని మజ్జిగ**
- **దాతల సహకారంతో గుండ్రపల్లిలో కొనసాగుతున్న చలివేంద్రం.. నిర్వాహకుల మానవత్వం**



**నెక్కొండ, ఏప్రిల్ 07: (ప్రజా జ్యోతి)**వేసవి కాలం ప్రారంభంలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఎండ తీవ్రతకు అల్లాడుతున్న బాటసారుల దాహార్తిని తీర్చడమే పరమావధిగా నెక్కొండ మండలం గుండ్రపల్లిలోని ఎస్.ఆర్. టెంట్ హౌస్ నిర్వాహకులు చేస్తున్న కృషి అందరినీ ఆకట్టుకుంటోంది. గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ద్వారా నిత్యం స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తూ, బాటసారులకు సేదదీరుస్తున్నారు. కేవలం నీటితోనే ఆగకుండా, ప్రత్యేకంగా ప్రతి మంగళవారం మజ్జిగ పంపిణీ చేపడుతూ తమ ఉదారతను చాటుకుంటున్నారు. బిజెపి నాయకులు దామచర్ల రామారావు అందించిన ఆర్థిక సహకారంతో ఈ మంగళవారం ప్రయాణికులకు, బాటసారులకు చల్లని మజ్జిగను అందజేశారు. ఎండలో ప్రయాణించే వారికి మజ్జిగ ఎంతో ఉపశమనాన్ని ఇస్తుందని, ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ప్రతి మంగళవారం లస్సీ లేదా మజ్జిగ వంటి పానీయాలను అందిస్తున్నామని, పదిమందికి సేవ చేయడంలో ఉండే తృప్తి వెలకట్టలేనిదని వారు పేర్కొన్నారు. సమాజంలో ఆర్థికంగా నిలకడగా ఉన్న వారు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలని, రామారావు వంటి దాతలు ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో మరికొంతమంది దాతలు తోడ్పాటు అందిస్తే, ఈ చలివేంద్రాన్ని మరింత మెరుగ్గా నిర్వహించి, మరెందరికో సేవ చేసే అవకాశం ఉంటుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహక బృందం కృతజ్ఞతలు తెలియజేసింది.

## నార్లపురంలో ప్రభుత్వ భూమి ఆక్రమణ

- **పట్టించుకోని రెవెన్యూ అధికారులు**
- **తుడుం దెబ్బ డివిజన్ అధ్యక్షుడు పోడేం బాబు**



**ఏటూర్ నాగారం ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి** తాడ్వాయి మండలం నార్లపురం గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణ జరిగిన ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి ములుగు డివిజన్ అధ్యక్షుడు పోడేం బాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గతంలో జి సి సి.రేషన్ షాపు నిర్మాణం కోసం ప్రభుత్వం స్థలం కేటాయించగా, ఆ భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. అనంతరం ప్రభుత్వం వేరే ప్రదేశంలో కొత్త రేషన్ షాపు నిర్మించింది.అయితే పాత ప్రభుత్వ స్థలంలో ఉన్న శిధిల భవనాన్ని కొంతమంది వ్యక్తులు అక్రమంగా కూలగొట్టి, ఆ భూమిని ఆక్రమించి రేకుల షెడ్ నిర్మాణం చేపట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ చర్య పూర్తిగా చట్టవిరుద్ధమని స్థానికులు తెలిపారు.ఈ విషయంపై తక్షణమే దర్యాప్తు చేసి ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి ములుగు డివిజన్ అధ్యక్షుడు పొడం శోభన్ ఐటిడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 20 లీటర్ల గుడుంబా పట్టివేత

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని మేడిగడ్డ బ్యారేజ్ వద్ద 20 లీటర్ల గుడుంబాను పట్టుకున్నట్టు ఎస్సై తెలిపారు. వివరాల్లోకి వెళితే మహాదేవపూర్ ఎస్సై కే. పవన్ కుమార్ తన సిబ్బందితో ఎల్ అండ్ టి రోడ్డు, మెడిగడ్డ బ్యారేజ్, అంబటిపల్లి వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా అంకిత పోస్టు నడి కూడా గ్రామానికి చెందిన సప్పిడి అశోక్ ,మాడెం పర్వతాలు మహారాష్ట్ర వైపు నుండి బైక్ పై ప్లాస్టిక్ కవర్ ను పట్టుకొని వస్తూ అనుమానాస్పదంగా కనిపించగా, వెంటనే ఎస్సై వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా 20 లీటర్ల నిషేధిత గుడుంబా దొరికింది. వెంటనే గుడుంబాను మరియు బైకును స్వాధీన పరచుకొని, పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కే.పవన్ కుమార్ తెలిపారు.



## ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని రక్షించుకోవాలి

- **ఆరోగ్యమే- మహాభాగ్యం**
- **చైర్ పర్సన్ లక్ష్మీరామానంద్**



**నర్సంపేట ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** ఏప్రిల్ 7 ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఏ.ఎస్.ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ ఆధ్వర్యంలో నర్సంపేట బాయ్స్ హైస్కూల్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మున్సిపల్ ఛైర్పర్సన్ లక్ష్మీరామనంద్ ,మున్సిపల్ కమిషనర్ భాస్కర్ లు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ఛైర్పర్సన్ లక్ష్మీరామానంద్ మాట్లాడుతూ,తమ ఆరోగ్య రక్షణకొరకుప్రతి ఒక్కరు వాకింగ్,యోగా చేస్తూ,గేమ్స్ ఆడుతూ,బలమైన ఆహారం తీసుకుంటూ తమ ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు. స్కూల్ విద్యార్థులు జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని,ముఖ్యంగా విద్యార్థులు వీటికి దూరంగా ఉండి ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు.మున్సిపల్ కమిషనర్ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి రోజు మనం తీసుకునే ఆహారం లోనే ఆరోగ్యం దాగి ఉన్నదని అన్నారు,ప్లాస్టిక్కవర్లలో వేడివేడిఆహారంతినకుండా,అనారోగ్య భారిన పడవద్దని అన్నారు. ప్రత్యన్మయము గా ఆరోగ్యాన్ని అందించే బయో కవర్లు వాడుతూ, ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోకన్స్యూమర్ ఫోరం జిల్లా అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,కౌన్సిలర్ పొన్నాల మనిషా, ఇన్చార్జి హెడ్ మాస్టర్ రవికుమార్, బిక్షపతి,రాంబాబు, ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థకార్యదర్శితంగెళ్ల,రవికాంత్,రాముసేవక్,విద్యార్థులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్




**ప్రజాజ్యోతి –మొగుళ్ళ పల్లి (ఏప్రిల్ 07)**మండలకేంద్రంలోని జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని మంగళవారం అడిషనల్ కలెక్టర్ విజయ లక్ష్మి పరిశీలించారు. పాత ఇసిపేట గ్రామంలో ఈజియస్ పథకం క్రింద జరుగుచున్న రోడ్డు ఫార్మేషన్ పనిని, లేబరు అటెండెన్స్ ను పరిశీలించారు.అదే గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని మేస్త్రికి ఆదేశించారు.మండలకేంద్రంలోని ఇందిరమ్మ ఇల్లు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హాస్టల్ తనిఖీ చేశారు.ఆమె వెంట ఎంపిడిఓ సురేందర్,ఏపిఓ.మాధవి, ఈసి. రాము సంబంధిత గ్రామ సర్పంచులు , పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## ఆసుపత్రిలో సదుపాయాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న రోగులు

- **బీజేపీ వినుకొల్లు చక్రవర్తి**



**ఏటూరునాగారం ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి** ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉన్నదని బీజేపీ మండల నాయకులు వినుకొల్లు చక్రవర్తి ఆరోపించారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ
గత సంవత్సరం కిందట ఆసుపత్రికి వచ్చిన డెంటల్ ఎక్విప్మెంట్ ఇప్పటికీ వినియోగంలోకి రాకపోవడం బాధాకరమని తెలిపారు. డెంటల్ డాక్టర్‌కు లక్ష రూపాయల వేతనం చెల్లిస్తున్నప్పటికీ, ప్రజలకు ఆ సేవలు అందకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.అలాగే డయాలసిస్ సేవలు కూడా పేరుకే ఉన్నాయని, అవసరమైన బెడ్స్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. డయాలసిస్ యూనిట్ లో మరిన్ని బెడ్స్ ఏర్పాటు చేసి, రోగులకు తగిన చికిత్స అందేలా చూడాలని డిమాండ్ చేశారు.ఆసుపత్రిలో ఆక్సిజన్ సిలిండర్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో రోగుల ప్రాణాలను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.పేషెంట్ల పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని, అవసరమైన సమయంలో డాక్టర్లు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చుట్టుపక్కల గ్రామాలు, మండలాలకు ప్రధాన ఆసుపత్రిగా ఉన్న ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన సదుపాయాలు లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని వినుకొల్లు చక్రవర్తి డిమాండ్ చేశారు.

## తహసిల్దార్ గా సత్యనారాయణ స్వామి బాధ్యతలు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ తహసీల్దార్ కార్యాలయంలో నూతన తహసీల్దార్ గా సత్యనారాయణ స్వామి మంగళవారం రోజు బాధ్యతలు స్వీకరించారు. బదిలీలలో భాగంగా ఇక్కడికి వచ్చిన ఆయనకు కార్యాలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మరియు జి. పి. ఓ లు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి ఎద్దడిని నివారించడమే తన లక్ష్యం

- **కాట్రపల్లి గ్రామ సర్పంచ్ రాపాక పద్మా బ్రహ్మచారి**



**రాయపర్తి ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** మండలంలోని కాట్ర పెల్లి గ్రామంలో త్రాగునీటి ఎద్దడి నివారణ కోసం పైపులైన్ పనులను మరమ్మత్తు చేయించారు.గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తు గ్రామంలో పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి గ్రామ ప్రజలకు నీటి సమస్య ఏర్పడకుండా ప్రత్యేక దృష్టి పెట్టి సమస్య ఏర్పడిన వెంటనే పరిష్కారం చేయిస్తున్నగ్రామ సర్పంచ్ రాపాక పద్మ బ్రహ్మచారి.గ్రామానికి వచ్చే మిషన్ భగీరథ నీరు సరిపడ రాకపోవడంతో మిషన్ భగీరథ అధికారులతో చర్చించి సమస్యను వివరించి గ్రామానికి సరిపడా నీరు అందించాలని కోరడం జరిగింది.మిషన్ భగీరథ అధికారులు గ్రామానికి విచ్చేసి సమస్యను తెలుసుకొని ప్రధాన పైపును తీయించి నీరు వాటర్ ట్యాంకులోనికి వెళ్లేలా మరమ్మతు చేయడం జరుగుతుంది.

## అనంతారం గ్రామంలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జెండా ఆవిష్కరణ చేసిన బూత్ అధ్యక్షుడు గింజుపల్లి శ్రీకాంత్



**సంగెం,గీసుగొండ,ఏప్రిల్07(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గీసుగొండ మండలం అనంతరం గ్రామంలో భారతీయ జనతా పార్టీ పతాకాన్ని పోలింగ్ బూత్ అధ్యక్షులు గింజుపల్లి శ్రీకాంత్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు నిమ్మగడ్డ జాన్ విక్రమ్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ మరిపూడి రోశయ్య,చొక్కం శ్రీను,మాజి వైస్ ఎంపిపి కామని భాస్కర్,మరిపూడి శ్రీనివాస్,దండ నవీన్,బోయపాటి రాంబాబు,అల్ల హనుమంతరావు,దూడే దిలీప్,తరుణ్ మద్దూకూరి శ్రీనివాస్,ఇరుకులపాటి అంజయ్య,బోయపాటి నర్సింహారావు,దండ భద్రయ్య ,అల్ల వినయ్, ఇరుకులపాటి హరిబాబు,ఎంబడి రాజశేఖర్,గట్ల బిక్షపతి, రవి, గ్రామస్తులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ రద్దుకు ప్రభుత్వం కుట్ర..!

- -తెలంగాణ బీసీ ప్రజాసంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్



**సంగెం,ఏప్రిల్07(ప్రజాజ్యోతి):** ఫీజు రీయింబర్స్మెంట్ రద్దుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని తెలంగాణ బీసీ ప్రజాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ ఆరోపించారు.మంగళవారం రోజున బీసీ నేతలతో కలిసి మాట్లాడారు.ఉమ్మడి రాష్ట్రంలో బీసీ విద్యా ర్థుల ఉన్నత విద్యకు భరోసా కల్పించడానికి 2008లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డితో పోరాడి ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని సాధించుకున్నామని తెలిపారు.తెలంగాణ వచ్చాక గత భారాస ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నీరుగారుస్తూ వచ్చాయని, ఐదేళ్లుగా బకాయిలు విడుదల కాకపోవటంతో 22 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని,హైకోర్టు తీర్పుపై సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించాలని అన్నారు.బీసీ మంత్రులు తమ పదవులకు రాజీనామాలు చేసి ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజాసంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ లయన్ పద్మజాదేవి,బీసీ సీనియర్ నాయకురాలు మాడిశెట్టి అరుంధతి,హనుమకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు బాసాని సంధ్యారాణి,రాష్ట్ర కార్యదర్శి గుడికందుల వీరేశం,హనుమకొండ జిల్లా బీసీ నాయకులు రంజిత్ గౌడ్,బీసీ మహిళా నాయకురాలు సునీత బెజ్జాల కోటేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

## పల్లి ప్రకృతి వనం లో మంటలు

**ఖానాపురం /ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)**



ఖానాపురం మండలం నాజీ తండా పల్లె ప్రకృతి వనంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. సమీపంలోని అడవి ప్రాంతం నుంచి మంటలు ఇటువైపు వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో గ్రామ ప్రాంతాల్లో ఆహ్లాదకరమైన ప్రకృతితో మమేకమై సేద తీరేందుకు ఏర్పాటుచేసిన ప్రకృతి వనాలు, అధికార కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్వీర్యమయ్యాయి. ఒకవైపు నీళ్లు లేక చెట్లు పోతుండగా, మరోవైపు అగ్ని ప్రమాదాలతో తమ ఉనికిని కోల్పోతున్నాయి.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

- వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 07** ప్రజలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సకాలంలో సరైన వైద్య సేవలు పొందాలని గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ అనూష ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని నిరంతరం తెలుసుకోవాలని సూచించారు.రోజూ వ్యాయామం యోగా సాధన పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తుందని, ఈ సంవత్సరం ఆరోగ్యానికి కలిసి విజ్ఞానానికి మద్దతుగా నిలుద్దాం" అనే అంశంతో ఆరోగ్య సేవల్లో విజ్ఞానశాస్త్ర ప్రాముఖ్యతను తెలియజేస్తున్నారని పేర్కొన్నారు.వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా వాటిని నివారించుకునే అవకాశం ఉంటుందని, అందరూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నిహారిక డాక్టర్ సుచరిత సూపర్వైజర్ రాజేశ్వరి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితునికి జైలు శిక్ష, జరిమానా

- నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులకు జిల్లా ఎస్పీ అభినందనలు

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 07**

గణపురం మండలం చెల్పూరు గ్రామంలో జరిగిన హత్యాయత్నం కేసులో నిందితునికి భూపాలపల్లి అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి ఎ నాగరాజు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,500 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. వివరాల్లోకి వెళ్లితే చెల్పూరు గ్రామానికి చెందిన బమ్మ బిక్షపతి (50 సం"లు) బజ్జీల దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. 2022 జనవరి 7వ తేదీన అదే గ్రామానికి చెందిన తాళ్లపెల్లి రాజు మద్యం సేవించి అక్కడికి వచ్చి బిక్షపతిని చాప ముక్కలు ఇవ్వమని అడిగాడు. డబ్బులు ఇవ్వాలని చెప్పడంతో ఆగ్రహించిన నిందితుడు దుర్భాషలాడుతూ చంపాలనే ఉద్దేశంతో మూకుడులో మసులుతున్న వేడి నూనెను ఫిర్యాదుదారునిపై పోశాడు. దీంతో ఫిర్యాదుదారునికి కాళ్లపై గాయాలు కాగా, ప్రాణభయంతో అక్కడి నుంచి పారిపోయాడు. అదే రోజు గణపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయగా, అప్పటి ఎస్‌హెచ్ఒ ఉదయ్ కిరణ్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టు విచారణలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎండి రఫీక్ వాదనలు వినిపించగా కోర్టు లైజనింగ్ ఆఫీసర్ జి వెంకన్న ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ శ్వేత సాక్షులను ప్రవేశ పెట్టారు. విచారణలో నిందితునిపై నేరం రుజువైనందున. న్యాయమూర్తి శిక్ష విధించారు. ఈ కేసులో నిందితునికి శిక్షపడేలా కృషి చేసిన అధికారులను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రత్యేకంగా అభినందించారు.

## నిఘా నేత్రలతో నేరాల నియంత్రణ

- కాటారం డిఎస్పి సూర్యనారాయణ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్ గ్రామం లో పోలీస్ వారి సూచన తో బొమ్మాపూర్ గ్రామస్థులు సీసీటీవీ ప్రోగ్రాం లో భాగంగా 10 సీసీ కెమెరాలను ఏర్పరచుకొన్నారు. ఈ సీసీ కెమెరాలను కాటారం డిఎస్పి సూర్యనారాయణ ప్రారంభించి మాట్లాడుతూ యువత గంజాయికి, మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదు అని , సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రజలు మరియు యువత కు బండి నడిపేటప్పుడు అన్నీ పేపర్స్ కలిగి ఉండాలని, తప్పక హెల్మెట్ దరించాలని, ఎక్కువ స్పీడ్ గా బండ్లు నడుపొద్దు డీఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై పవన్ కుమార్, సిబ్బంది మరియు బొమ్మాపూర్ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటిని ప్రకటించిన పీసీసీ అధ్యక్షుడు


TELANGANA PRADESH CONGRESS COMMITTEE
B. MAHESH KUMAR GOUD M.L.C.
President
ORDER

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి & స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచనల మేరకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పైడకుల అశోక్ తో పాటుగా నూతనంగా 41 మందితో మంగళవారం జంబో కమిటీని పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు.ఈ సందర్భంగా నూతనంగా వివిధ పోస్టులకు నియమించబడిన నాయకులకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## స్మిత్సోనియన్ ఫోటోగ్రఫీ పోటీలో నలిమెల అరుణ్ తీసిన ఫోటో ఎంపిక

- అరుణ్ కు అభినందనల వెల్లువ





**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 7.** ప్రతిష్టాత్మకమైన 'స్మిత్సోనియన్' మ్యాగజైన్ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలో భారత దేశం తరపున తెలంగాణ రాష్ట్రం నుండి భూపాలపల్లికి చెందిన ఫోటోగ్రాఫర్ అరుణ్ నలిమెల తీసిన ఫోటో ఎంపికైంది. తన అద్భుతమైన ప్రతిభతో అరుణ్ అంతర్జాతీయ వేదికపై తెలుగు రాష్ట్రాల ఖ్యాతిని చాటగా అరుణ్ ఫోటోగ్రఫీ ప్రతిభకు అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభించింది. వివరాల్లోకి వెళ్లితే వారణాసిలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు వెలిగించిన ప్రమిదల మధ్య ఒక మహిళ నడుచుకుంటూ వెళ్తున్న దృశ్యాన్ని అరుణ్ తన కెమెరాలో బంధించారు. సిటీ ఆఫ్ లైట్స్" అనే శీర్షికతో అరుణ్ క్లిక్ చేసిన ఈ ఫోటో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన వేలాది ఎంట్రీల మధ్య ప్రత్యేకంగా నిలిచింది. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ మనం పూర్తి భక్తితో సంస్కృతిని చిత్రీకరించినప్పుడు కొన్ని అద్భుతమైన చిత్రాలు వాటంతట అవే మనకు లభిస్తాయని ఈ ఫోటో కూడా అలా దేవుడు ఇచ్చిన కానుక లాంటిదే అని పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన 33 ఏళ్ల అరుణ్ 2013లో తన అన్నయ్య స్ఫూర్తితో ఫోటోగ్రఫీని మొదలుపెట్టారు. మొదట్లో వన్యప్రాణుల ఫోటోలు తీసే అరుణ్ ఆ తర్వాత భారతీయ సంస్కృతిపై దృష్టిసారించారు. గతంలో ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమంలో అరుణ్ ఫోటోగ్రఫీని అభినందించారు. అరుణ్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పలువురు ఫోటోగ్రాఫర్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు, బంధువులు, కుటుంబ సభ్యులు అరుణ్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ రివ్యూ సమావేశం విజయవంతం

- మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది
- రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మంగళగిరి సుగుణ, రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఐ. వెంకట సుబ్బమ్మ



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07 ( ప్రజాజ్యోతి ) :** మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మంగళగిరి సుగుణ, రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఐ. వెంకట సుబ్బమ్మ అన్నారు. ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలాంబ, రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి సూచనలతో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిర ఆధ్వర్యంలో జనగామ డీసీసీ కార్యాలయంలో మంగళవారం జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ రివ్యూ మీటింగ్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మంగళగిరి సుగుణ, రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఐ. వెంకట సుబ్బమ్మ హాజరై మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, రాష్ట్ర అధ్యక్షురాలు స్వర్ణక్క బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ప్రతి రివ్యూ మీటింగ్‌కు అధిక సంఖ్యలో హాజరవ్వాలని పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జనగామలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలను గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని సూచించారు. రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని, గ్రామ, బూత్ స్థాయి కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ వంగాల కళ్యాణి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మున్ని బేగం, జిల్లా సెక్రటరీ పద్మ, బ్లాక్ అధ్యక్షురాలు జక్కుల అనిత, టౌన్ అధ్యక్షురాలు ఇఫ్తార్ శ్రీలత, మండల అధ్యక్షులు మాలతి రెడ్డి, భాగ్యలక్ష్మి, వార్డు అధ్యక్షులు నవనీత, లక్ష్మి, కోమలత, రజియా, జోయల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 17 లోగా జనగణన కు సంబంధించిన హౌస్ లిస్ట్ పూర్తి చేయాలి




**వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి ):** వరంగల్ జిల్లాలో ఈనెల 17వ తేదీలోగా జనగణనకు సంబంధించిన హౌస్ లిస్టింగ్ బ్లాక్ వారీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి అధికారుల తో హౌస్ లిస్టింగ్ బ్లాక్ ల వారిగా పూర్తి చేయడంపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. జనగణన కు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను సిబ్బందిని నియమించాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వై.వి. గణేష్, డీఆర్ఓ విజయలక్ష్మి, జెపీసీఓ రాంరెడ్డి, ఆర్డీఓ ఉమా రాణి, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల సమావేశం

- - నాయి బ్రాహ్మణులు ఐక్య పోరాటలు సిద్ధంగా ఉండాలి
- - నాయి బ్రాహ్మణ జిల్లా గౌరవ అధ్యక్షుడు జంపాల రవీందర్



**వెంకటాపూర్ ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి ):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో మంగళవారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల సమావేశం కురుమళ్ళ సంపత్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా గౌరవ అధ్యక్షుడు జంపాల రవీందర్, ముత్యాల రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా జంపాల రవీందర్ మాట్లాడుతూ.. మండలంలోని నాయి బ్రాహ్మణుల సమస్యలపై అందరూ సంఘటితం కావల్సిన సమయం వచ్చిందన్నారు.నాయి బ్రాహ్మణుల ఐక్య పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కోరారు.మండల కేంద్రాలలో కమ్యూనిటీ హాల్ నిర్మించుకొనుటకై సంఘటితంగా ఉండాలని, అలాగే దేవాలయాలు జాతరలో వృత్తిపై హక్కులు సాధించుకోవాలన్నారు. వృత్తిపై కార్పొరేట్ శక్తుల దాడిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం మండల కమిటీని గ్రామ కమిటీల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా కురుమళ్ళ సంపత్ ఉపాధ్యక్షుడిగా దుబ్బాక ప్రవీణ్,ప్రధాన కార్యదర్శిగా మురహరి సంపత్, కోశాధికారిగా చెన్న శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మొగిలిచర్ల అనిల్, సభ్యులుగా మద్రిపల్లి కిషన్, చెన్న కుమార్,చెన్న శంకర్, చెన్న భూమయ్య,దుబ్బాక క్రాంతి,కురుమళ్ళ భద్రయ్య, దేవరకొండ వేణు,దేవరకొండ సతీష్ తదితరులున్నారు.

## టెండర్ విధానం వద్దు, చేనేత కార్మికుల ఆవేదన

**శాయంపేట మార్చి 7 ప్రజా జ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం టెక్సో విధానాన్ని రద్దు చేసి టెండర్ విధానాన్ని ప్రవేశపెట్టడంపై చేనేత కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ టెండర్ విధానం వల్ల చేనేత రంగం ప్రైవేటీకరణ దిశగా వెళ్లి, సంప్రదాయ కార్మికులకు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం అమలులోకి తీసుకురావాలని భావిస్తున్న టెండర్ విధానం ద్వారా ప్రైవేటు వ్యక్తులు, సంస్థలు వస్త్రాల కొనుగోలు ప్రక్రియలో పాల్గొనే అవకాశం కల్పించబడుతుందని, దీనివల్ల చిన్నతరహా చేనేత కార్మికులు పోటీ చేయలేక తీవ్ర నష్టపోతారని కార్మికులు పేర్కొన్నారు. ఈ విధానం అమలైతే చేనేత పద్మశాలి కార్మికులు పనిలేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు.ఈ నేపథ్యంలో చేనేత కార్మికులు పెద్దఎత్తున ధర్నా నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. టెండర్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న టెక్సో విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. టెక్సో విధానం ద్వారా చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి లభించిందని, వారి జీవనోపాధి స్థిరంగా కొనసాగిందని వారు గుర్తుచేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, వారికి చేతి నిండా పని కల్పించే విధానాలను అమలు చేయాలని వారు కోరారు.చేనేత రంగాన్ని కాపాడాలంటే టెక్సో విధానాన్ని కొనసాగించడం అత్యవసరమని కార్మికులు స్పష్టం చేశారు.

# అర్హులైన ప్రతి బాలికకు హెచ్‌పీవీ టీకా వేయించాలి

- ♦ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఏకైక మార్గం:వైద్యాధికారి డాక్టర్ సరోజ

**చెన్నారావుపేట ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి )** పద్నాలుగేళ్లు నిండిన ప్రతి అమ్మాయికి తప్పనిసరిగా హెచ్‌పీవీ వాక్సిన్ వేయించాలని చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఈ సందర్భంగా డాక్టర్ సరోజ మాట్లాడుతూ.. హ్యూమన్ పాపిల్లోమా వైరస్ హెచ్ పి వి అనేది 200 కంటే ఎక్కువ రకాల వైరస్‌ల సమూహమని వివరించారు. ఈ వైరస్ శరీరంలో దీర్ఘకాలం పాటు ఉండటం వల్ల మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ ప్రాణాంతక వ్యాధిని నివారించాలంటే సకాలంలో టీకా వేయించుకోవడమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు.ఏప్రిల్ 2011 నుండి ఏప్రిల్ 2012 మధ్య జన్మించి, 14 ఏళ్లు నిండిన బాలికలందరూ భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ ముప్పు నుంచి రక్షణ పొందాలని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని టీకా వేయించుకోవాలి తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఈ టీకా విషయంలో ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా అర్హులైన బాలికలందరికీ వాక్సిన్ ఇప్పించాలని కోరారు.

# ఆరోగ్యం పట్ల అందరూ జాగ్రత్తగా ఉండాలి అందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలి

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కుమారి జి. శశి



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి ):** ఆరోగ్యం పట్ల అందరూ జాగ్రత్తగా ఉండాలని, అందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కుమారి జి. శశి అన్నారు. మంగళ వారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జనగామ లోని ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కుమారి జి. శశి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల అందరూ జాగ్రత్తగా ఉండాలని, అందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని, పౌష్టిక ఆహారం తీసుకోవాలని, రోజు వ్యాయామము చేయాలని, ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా వెంటనే డాక్టర్ని సంప్రదించాలని అన్నారు. గవర్నమెంట్ రూపొందించిన ప్రతి పథకము జాగ్రత్తగా తెలుసుకోవాలని, మీకు వచ్చే గవర్నమెంట్ పథకాలను సక్రమంగా ఉపయోగించుకోవాలని అన్నారు. గవర్నమెంట్ రూపొందించిన ఆరోగ్య పథకాలను మొదటిగా ఆశా వర్కర్ల నుండి, డాక్టర్ల నుండి ఎప్పటికప్పుడు ప్రజలందరూ తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనురాధ జాదవ్, డాక్టర్ రేవతి, ప్రైమరీ హెల్త్ సెంటర్ స్టాఫ్, ఆశా వర్కర్లు, లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ ఎం. రవీంద్ర, పారా లీగల్ వాలంటీర్స్ సుందరయ్య,అమృత పాల్గొన్నారు.

# మండలంలోని పలువురుపై అట్రాసిటీ కేసు నమోదు

- ♦ పరస్పరం ఫిర్యాదు చేసుకున్న ఇరు వర్గాలు.. 12 మందిపై కేసు

**చెన్నారావుపేట ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి )** మండలంలోని అమీనాబాద్, బాపునగర్ గ్రామాల మధ్య చోటుచేసుకున్న గొడవ ఉద్రిక్తంగా మారింది. ఈ ఘర్షణకు సంబంధించి అమీనాబాద్ సర్పంచ్, ఉపసర్పంచ్‌తో సహా ఇరు వర్గాలకు చెందిన 12 మందిపై కేసులు నమోదైనట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి..

### ››› ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు...

బాపునగర్ గ్రామానికి చెందిన అజ్మీర రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అమీనాబాద్ గ్రామానికి చెందిన పలువురిపై అట్రాసిటీ కేసు నమోదైంది. అమీనాబాద్ సర్పంచ్ ధారా రంజిత్, ఉపసర్పంచ్ బండి హరీష్, సింగారబోయిన కుమారస్వామి, దయ్యాల రాజు, మునుకుంట రమేష్, చీర అశోక్, మంద శ్రావణ్ తనను కులం పేరుతో దూషించి, దాడికి పాల్పడ్డారని రాజు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

### ››› ఎదురు కేసు నమోదు...

మరోవైపు, అమీనాబాద్ గ్రామానికి చెందిన సింగారబోయిన కుమారస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాపునగర్ వాసులపై కూడా కేసు నమోదైంది. గొడవ విషయమై మాట్లాడడానికి వెళ్లిన తనను అడ్డుకొని, బండిని నిలిపివేసి తిట్టి కొట్టారని కుమారస్వామి పోలీసులకు తెలిపారు. ఈ ఫిర్యాదు ఆధారంగా బాపునగర్‌కు చెందిన అజ్మీర రాజు, భూక్యా రాజు, బాదావత్ గణేష్, బాదావత్ భాస్కర్, బాదావత్ రాజేందర్, అజ్మీర రాములపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

# ఎంజిఎంను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07, (ప్రజాజ్యోతి )** ఎంజిఎం దవాఖానలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. జనరల్ ఓపి విభాగంలో రోగులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు.విధులల్లో ఉన్న వైద్యులతో నేరుగా మాట్లాడారు. రోగులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుపేరేండెంట్ ఛాంబర్ లో ఇటీవలే దవాఖానలో జరుగుతున్న పరిణామలపై సుదీర్ఘంగా చర్చించారు. మెడిసిన్ విభంగాలో ఉన్న అలసత్వం కావాల్సిన నిధులపై సత్వరమే ప్రణాళిక ఇవ్వాలని కోరారు. పేద ప్రజలకు వైద్యారోగ్యంలో కల్పవృక్షం లాంటి ఈ దవాఖానను ప్రతి ఒక్కరి అంకిత భావంతో పనిచేయాలని కోరారు.

# కర్రెగుట్టల్లో పర్యటించిన డీజీపీ శివధర్ రెడ్డి

- కోఆర్డినేషన్ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన
- కాఫెడ్ గ్రౌండ్లో ఆలివ్-ఆరివ్ ప్రోగ్రాంలో పాల్గొన్న పోలీస్ బాస్
- రోడ్డు భద్రత ప్రమాణాలపై ప్రజలకు అవగాహన
- ప్రతి వాహనదారుడు హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించాలని సూచన







**వెంకటాపురం,ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి)** :తెలంగాణ-చత్తీస్ ఘడ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో మంగళవారం డీజీపీ శివధర్ రెడ్డి పర్యటించారు.కర్రెగుట్టలోని పామూనూరు బెస్ క్యంప్ సమీపంలో పోలీస్ ఔట్ పోస్టును,ఇంటర్ ఏజెన్సీ కోఆర్డినేషన్ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..మొరుమూరు నుండి పామూనూరు వరకు దట్టమైన అడవుల్లో రోడ్డు నిర్మాణం చేశామని డోలి,జెల్లా,చలిమెల గ్రామాలకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాని అన్నారు.ఈ ప్రాంతంలో ఉన్న ఆదివాసీల అభివృద్ధి ధ్యేయంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు.పామూనూరు గ్రామస్థులకు అత్యవసర సమయాల్లో ఉపయోగపడేందుకు అటో,ద్విచక్ర వాహానాన్ని అందిచామని అన్నారు.తెలంగాణ రాష్ట్రం మావోయిస్టు రహిత రాష్ట్రం అన్నారు.నక్సలిజాన్ని రూపు మాపేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే సాధ్యం అయ్యిందని,ఇంకా ఆరుగురు మావోలు ఉన్నారని వారు మన రాష్ట్రంలో లేరని పేర్కొన్నారు.మిగిలిన మావోయిస్టులు లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలవాలని అన్నారు.అనంతరం వెంకటాపురం మండల కేంద్రంలోని కాఫెడ్ గ్రౌండ్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆలివ్-ఆరెవ్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ ను తప్పనిసరిగా పాటించాలని అన్నారు.ముఖ్యంగా బైక్ నడిపే వాళ్ళు వెనక కూర్చున్న వ్యక్తులు ఇద్దరు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని తెలిపారు.అలా హెల్మెట్ ధరించి ప్రయాణించినప్పుడు అనుకోకుండా ప్రమాదం జరిగితే రక్షణగా ఉంటుందని అన్నారు.కారు ఇతర పెద్ద వాహనాలు నడిపే వాళ్ళు సీటు బెల్టు పెట్టుకొని సురక్షితమైన డ్రైవింగ్ చేయాలని,వాహనాలు నడిపే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదమని అన్నారు.కుటుంబంలోని పెద్దలు ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా యువతకు వివరించాలని సూచించారు.తదనంతరం ఆలివ్-ఆరవ్ పోస్టర్లను ఆవిష్కరించారు.గ్రామస్తులకు హెల్మెట్లను అందజేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరాన్ని డిజిపి సందర్శించారు.ఈ కార్యక్రమంలో సీసీఎఫ్వ సువర్ణ,ఇంటిలిజన్సీ ఐజీ విజయ్ కుమార్,ఎస్పీ సుధీర్ రామ్ నాద్ కేకన్,సీఐ ముత్యం రమేష్,ఎస్సై తిరుపతిరావు,కృష్ణ ప్రసాద్,సతీష్,కెన్నయ్యగూడెం,ఏటూరునాగారం,మంగపేట ఎస్సైలు,పోలీస్ సిబ్బంది,సిఆర్పిఎఫ్ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ - 2026 ఎన్నిక



**మహాముత్తారం,ఏప్రిల్ 7. ప్రజాజ్యోతి**ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహా ముత్తారం మండల అధ్యక్షులు రామగిరి రాజు ఆధ్వర్యంలోమంగళవారం మహాముత్తారం మండల కేంద్రంలోని దళిత, బిసి, ప్రజా ప్రతినిధులు మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు, మండలంలోని వివిధ గ్రామాల ప్రముఖులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈనెల 14న జరగనున్న భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించాలని అందరూ ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నారు.ఈ వేడుకల నిర్వహణ బాధ్యతల కోసం అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు.ఉత్సవ కమిటీ బాధ్యులుగౌరవ అధ్యక్షులు మందల రాజిరెడ్డి అధ్యక్షులు లింగమళ్ళ దుర్గయ్య ఉపాధ్యక్షులు జాటోత్ వంశీ రాజ్ ముక్కెర రాజమల్లు గౌడ్ ప్రధాన కార్యదర్శి లింగమళ్ళ శంకర్ కార్యదర్శి పంగ సంపత్,భూక్యా భాస్కర్, ఉయ్యాల రాజ్ కుమార్ కోశాధికారి: రామగిరి రాజు కార్యవర్గ సభ్యులు: అజ్మీర ఫూల్ సింగ్,పీక కిరణ్,రాదారపు స్వామి,తాటి బాపు,గంధం రాజు,పంగ సురేందర్,పక్కల రాజబాబు,భూతం మధుకర్,రాదారపు రాంబాపులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమన్ని మండలంలోని ప్రజలు, మేధావులు మరియు యువత పెద్ద ఎత్తున పాల్గొని ఈనెల 14న జరిగే బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

## హాస్పిటల్ ను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**ప్రజాజ్యోతి -మొగుళ్ళ పల్లి (ఏప్రిల్ 07)**మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ విజయలక్షి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లోని రికార్డులను పరిశీలించి ప్రతి డిపార్ట్మెంట్ కు సంబందించిన విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రపంచఆరోగ్య దినోత్సవ సందర్బంగా వైద్యాధికారిణి నవత ఆధ్వర్యంలో ఆశాలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో అడిషనల్ కలెక్టర్ మాట్లాడారు. అసంక్రమణ వ్యాధులు అయినటువంటి (ఎన్ సి డి ) బిపి, షుగర్, క్యాన్సర్ లాంటి వ్యాధులను అరికట్టేందుకు ఆశా కార్యకర్తల పాత్ర కీలకమైందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాట్ల విజయ రవీందర్, ఎంపిడిఓ సురేందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. రాజేంద్రప్రసాద్,ఎమ్ ఎల్ హెచ్ పి డాక్టర్స్, సూపర్వైజర్స్, హెల్త్ అసిస్టెంట్ ఆస్పత్రి సిబ్బంది, ఏ ఎన్ ఎమ్ లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**వెంకటాపురం,ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి) :**సీఎంఆర్ఎఫ్ పథకం పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.మంగళవారం ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా 9 మంది లబ్ధిదారులకు రూ.4 లక్షల 96వేల చెక్కలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,సీనియర్ నాయకులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు,యువ నాయకులు బాలసాని వేణు,యూత్ అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ,మాజీ ఎంపిటిసి గార్లపాటి రవి,నాయకులు పల్నాటి ప్రకాష్ రావు,రవి,రామకృష్ణ,వెంకటేశ్వర్లు,రామ్ కుమార్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## దళిత రత్న అవార్డు గ్రహీత తుళ్ళ రవి ని అభినందించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**వర్ధన్నపేట, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి**స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 119వ జయంతి ఉత్సవాల సందర్భంగా దళిత సేవలో విశేష కృషి చేసినందుకుగాను వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుళ్ళ రవి కి దళిత రత్న అవార్డు లభించింది. ఈ సందర్భంగా నేడు తుళ్ళ రవి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నాగరాజు ని మర్యాదపూర్వకంగా కలిసి వారి చేతులమీదుగా దళిత రత్న అవార్డును స్వీకరించారు.ఎమ్మెల్యే నాగరాజు తుళ్ళ రవి ని శాలువాతో సత్కరించి, స్వీట్ తినిపించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దళితుల అభివృద్ధి కోసం తుళ్ళ రవి చేస్తున్న సేవలు అభినందనీయం, రాబోయే రోజుల్లోనూ దళితుల అభివృద్ధికి మరి కృషి చేయాలి,సమాజ సేవలో ఇదే విధంగా ముందుకు సాగుతూ దళితుల హక్కుల సాధన కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పి.ఆర్.సి, డి.ఏలు వెంటనే ప్రకటించాలి

- ప్రభుత్వ ఉపాధ్యాయుల డిమాండ్
- ఎస్ఎస్సి స్పాట్ వాల్యూయేషన్ కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి):** టిటిజెఏసి, యూఎస్పిసి, జాక్టో రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎస్సి స్పాట్ వాల్యూయేషన్ కేంద్రాల్లో ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని విమర్శించారు. గత సంవత్సరం ఎస్ఎస్సి పేపర్ల మూల్యాంకనానికి సంబంధించిన పారితోషికం ఇప్పటికీ చెల్లించకపోవడం దురదృష్టకరమని, దీనికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయులకు రావలసిన జీపీఎఫ్, టీఎస్జీఎల్ఐ, మెడికల్ రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. మూడు సంవత్సరాలు గడిచినా పి.ఆర్.సి ప్రకటించకపోవడం విచారకరమని, పెండింగ్లో ఉన్న ఐదు డి.ఏలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పి.ఆర్.సి నివేదికను వెంటనే అమలు చేసి 2023 జూలై నుండి అమల్లోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి బెల్లంకొండ పూర్ణచందర్, ఉమ్మడి వరంగల్ జిల్లాల బాధ్యులు, యూఎస్పిసి, జాక్టో నాయకులు పాల్గొన్నారు. అనంతరం క్యాంప్ ఆఫీసర్ మరియు హనుమకొండ డీఈఓకు ఉపాధ్యాయుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.



# ఉద్యోగాల పేరుతో మోసం: నిందితుడి అరెస్ట్

- **ఉద్యోగాలు ఇప్పిస్తానని 5 లక్షల రూపాయల వసూలు.**

**చెన్నారావుపేట ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** పోలీసు ఉద్యోగాలిప్పిస్తామని నమ్మబలికి లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసానికి పాల్పడ్డ వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.

### »» నమ్మించి వంచించిన వైనం

మండల కేంద్రానికి చెందిన బోళ్ళ సుజిత్ అతని తమ్ముడు శ్రీకాంత్ ఉద్యోగాల కోసం హనుమకొండలో ఉంటూ కానిస్టేబుల్ మరియు ఇతర పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు. ఈ క్రమంలో శ్యాంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన కర్రు నాగరాజు వీరికి పరిచయమయ్యాడు. తనకు ఉన్నతాధికారులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, కానిస్టేబుల్ లేదా హోంగార్డ్ ఉద్యోగాలు ఇప్పిస్తానని వారిని నమ్మించాడు.



### »» రూ. 5 లక్షలు వసూలు.. ఆపై పరారీ

నాగరాజు మాటలను నమ్మిన సుజిత్ మరియు జెల్ల చందు కుటుంబ సభ్యులు ఉద్యోగాల కోసం సుమారు 5 లక్షల రూపాయలను అతనికి అందజేశారు. డబ్బులు తీసుకున్న తర్వాత నాగరాజు తన అసలు స్వరూపాన్ని బయటపెట్టాడు. చెప్పిన ప్రకారం ఉద్యోగాలు ఇప్పించకపోగా, అడిగితే పొంతన లేని సమాధానాలు చెబుతూ తప్పించుకో సాగాడు. బాధితులు తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో నాగరాజు పరారయ్యాడు.

### »» పోలీసుల రంగప్రవేశం.

తాము మోసపోయామని గ్రహించిన బాధితుడు బోళ్ళ సుజిత్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై రాజేష్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు నాగరాజును అదుపులోకి తీసుకుని విచారించగా మోసం చేసినట్లు అంగీకరించాడు. దీంతో నిందితుడిని మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

# రెండు కాళ్లు కోల్పోయిన ఆటో డ్రైవర్..

## ఇప్పుడు జీవితం మీ చేతుల్లో..!

- **బతుకు కోసం పోరాటం.. సహాయం కోసం ఆర్తనాదం..!**
- **కుమారస్వామి కన్నీటి కథ.. స్పందించాల్సిన సమయం ఇదే..!**
- **ఒక్క సహాయం.. ఒక కుటుంబానికి ప్రాణాధారం..!**





**పర్వతగిరి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి)** వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, వడ్లకొండ గ్రామానికి చెందిన కందికొండ కుమారస్వామి ఒకప్పుడు ఆటో నడిపి కుటుంబానికి అండగా నిలిచిన ఈ వ్యక్తి, నేడు మంచంపై కన్నీళ్లు మింగుతూ జీవిస్తున్నాడు. జీవితం ఇంత క్రూరంగా మారుతుందని ఆయన ఎప్పుడూ ఊహించలేదు. షుగర్ వ్యాధితో పోరాడుతూ కూడా కుటుంబాన్ని పోషించేందుకు రోజూ ఆటో నడిపిన కుమారస్వామి, ఒక్క చిన్న గాయం కారణంగా జీవితాన్ని కోల్పోయాడు. ఆటోలోని ఇనుప భాగం కాలికి గాయపడటం అది ఇన్ఫెక్షన్‌గా మారడం చివరికి వైద్యుల చేతుల్లో కుడి కాలును తొడ వరకు కోల్పోవడం ఇది ఒక్కో దశగా ఆయన జీవితాన్ని కుదిపేసింది. ఆ బాధ నుంచి కోలుకునేలోపే మరొక దెబ్బ తగిలింది. రక్త ప్రసరణ సరిగా లేక ఎడమ కాలును కూడా మోకాలి కింద వరకు తొలగించాల్సి వచ్చింది. ఇప్పుడాయనకు నడవడం కాదు కదలడమే కష్టం. ఒకప్పుడు ఇంటి పెద్దగా నిలిచిన వ్యక్తి, నేడు చిన్న పిల్లల లాగా ఇతరులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఇది ఒక మనిషి గౌరవానికి పడిన అతిపెద్ద దెబ్బ. ఇంట్లో ఆదాయం లేకుండా పోయింది. మందులు, చికిత్స ఖర్చులు పెరిగిపోయాయి. ప్రతి రోజు కుటుంబం ఒక ప్రశ్నతో తల్లడిల్లుతోంది రేపు ఎలా బతుకుతాం? కుమారస్వామి కళ్లలో ఇప్పుడు ఒక్కటే ఆశ ఎవరైనా సహాయం చేస్తారా? వీల్‌చైర్ లేక మంచానికే పరిమితమై ఉన్న ఆయన, బయట ప్రపంచాన్ని కూడా చూడలేని స్థితిలో ఉన్నాడు. చిన్న సహాయం కూడా ఆయనకు పెద్ద జీవనాధారం అవుతుంది. ఒక వీల్‌చైర్ కొంత ఆర్థిక సహాయం ఒక కుటుంబాన్ని మళ్లీ నిలబెట్టగలదు. ఒక్క సహాయం ఒక కుటుంబానికి జీవం పోస్తుంది. స్థానిక ఎమ్మెల్యేతో పాటు గ్రామ రాజకీయాలు బాధిత కుటుంబానికి ఏదో ఒక రూపంలో సహాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు అంటున్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు అక్రమ అరెస్ట్ దుర్మార్గం..

- **తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు..**



**పరకాల, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):** మాజీ మంత్రి ఏమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూన్నానని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... రాష్ట్ర సాధకులు, తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతి పిత, కేసిఆర్ ఆదేశాలమేరకు అలుపెరుగకుండా అవిశ్రాంతంగా తెలంగాణ ప్రజల పక్షాణ నిలబడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ కాంగ్రెస్ మంత్రుల భూ కుంభకోణాలను, ఆక్రమణలను వెలికి తీస్తూ, బాధితులైన రైతులకు, భూ యజమానులకు అండగా నిలుస్తున్న మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు హరీష్ రావు ముందస్తు అక్రమ అరెస్ట్ దుర్మార్గం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా పాలన పేరు మీద చేస్తున్న భూ కబ్జాలు, భూ ఆక్రమణలు, అవినీతి, హామీల వైఫల్యాన్ని ప్రశ్నిస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న బీఆర్ఎస్ నేతలను అక్రమంగా చేసిన అరెస్టు లను తీవ్రంగా ఖండిస్తున్నామని, ముఖ్యమంత్రి ఎవరిని అరెస్టు చేయడం లేదు స్వేచ్ఛగా తిరిగే హక్కు ఉందని, మమ్ములను విమర్శించినా అధికారం ఉపయోగించడం లేదు అని చెప్పిన 24 గంటలు గడవక ముందే పర్యటనకు పోవలసిన హరీష్ రావుతో సహా బీఆర్ఎస్ నేతలను ఎందుకు అరెస్ట్ చేశారో ముఖ్యమంత్రి జవాబు చెప్పాలన్నారు. హరీష్‌రావు, కేటీఆర్ ఇటీవల బయటపెట్టిన భూ కుంభకోణాలు ప్రభుత్వానికి వణుకు పుట్టిస్తున్నాయని, నిత్యం నిరంతరం ప్రభుత్వ దుర్మార్గాలను ఆధారాలతో సహా ఎత్తి చూపుతూ, ప్రజలకు వివరిస్తూ చైతన్యం చేస్తున్న హరీష్ రావు అరెస్ట్ ప్రభుత్వ పరాకాష్టకు నిదర్శనం, నిర్బంధాలు చేసినా, అరెస్టులు చేసినా బీ ఆర్ ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో పోరాటాలను ఉధృతం చేస్తుంది, ప్రజా కోర్టులో ఈ ప్రజావంచక కాంగ్రెస్ ప్రభుత్వానికి శిక్ష తప్పదని హెచ్చరించారు.

## రాష్ట్రంలో తొలిసారిగా ఉగాది-2026 డైరిని వరంగల్ శాఖ ప్రచురించడం అభినందనీయం

- **రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):** టియుడబ్ల్యుజె(ఐజేయు) వరంగల్ జిల్లా శాఖ వారు ప్రప్రథమంగా రూపొందించిన 2026 ఉగాది డైరీని హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం చైర్మెన్ మాట్లాడుతూ సమాజంలో నాల్గవ స్తంబంగా ఉన్న జర్నలిజం విలువలతో ముందుకు సాగాలంటె నిజాయితీగా పనిచేయాలని సూచించారు. అందుకోసం గత డెబ్బై సంవత్సరాలుగా టీయుడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ పనిచేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాల వారిగా సమగ్ర సమాచారాన్ని ఏకదాటికి తీసుకొచ్చె విధంగా యూనియమ్ తీసుకున్న డైరీ ఏర్పాటు నిర్ణయం స్వీకరించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలుస్తూ జిల్లా డైరీనీ ఆవిష్కరణ చేయడంపై వరంగల్ జిల్లా శాఖను అభినందించారు. అంతే కాకుండా రానున్న రోజుల్లో యూనియన్ ద్వారా జర్నలిస్టుల కష్టసుఖాల్లో జిల్లా నాయకులు పాలుపంచుకోవాలని సూచించారు. ఇదే విషయంపై భవిష్యత్తు కార్య చరణపై యూనియన్ సభ్యులకు యూనియన్ గుర్తింపు కార్డులతో పాటు ప్రతి సభ్యులకు పోలీస్ ల సమన్వయంతో వారి వాహనాల స్టిక్కర్లను అందింస్తామని యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీరాం రాందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్, కోశాధికారి కోదాటి గోపాలకృష్ణ, జాతీయ కార్యవర్గ సభ్యులు మిద్దెల రంగనాథ్, ఎలక్ట్రానిక్ మీడియా వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందులశ్రీధర్, సీనియర్ జర్నలిస్ట్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై అవగాహన పెంపుకు భారీ ర్యాలీ

- **ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహణ**




**వరంగల్ సిటీ, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఎంజీఎం నర్సింగ్ కాలేజ్‌లో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఎంజీఎం సెకండ్ గేట్ నుంచి ఎంజీఎం సర్కిల్ వరకు నిర్వహించిన ర్యాలీ అనంతరం మానవహారం చేపట్టి ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు వివిధ ఆరోగ్య అవగాహన ప్రదర్శనలు నిర్వహించారు. తదనంతరం ఐఎంఏ హాల్‌లో జరిగిన సమావేశంలో "విజ్ఞానానికి అండగా నిలుద్దాం – ఆరోగ్యం కోసం కలిసి పని చేద్దాం" అనే నినాదంపై కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ప్రసంగించారు. మానవ జీవితం ఎంతో విలువైనదని, దానిని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి మానసిక ప్రశాంతత, శారీరక శ్రమ, సమతుల ఆహారం అవసరమని సూచించారు. జీవనశైలిలో మార్పులు లేకపోవడం వల్లనే అనేక వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ అందిస్తున్న సేవలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత పాటించకపోవడం వల్ల సంక్రమిత, అసంక్రమిత వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకుంటే వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, వివిధ శాఖల సమన్వయంతో ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందిస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని చెప్పారు. ఆరోగ్య కార్యక్రమాలకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వైవి గణేష్, సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంజీఎం, రీజనల్ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్లు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఎంజీఎం నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.